# ఎరుకల కులస్తులకు అండగా ఉంటా

- భారీ మెజార్టీయే లక్ష్యం
- ఆత్మగౌరవ సభలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ఎరుకల ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 19 : ఎరుకల కులస్తులకు అండగా ఉంటానని ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివాసీ ఎరుకల సమస్యల పరిష్కారం కోసం ఎరుకల ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని కులాలకు రాజధానిలో భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడమే కాకుండా కొంత ఆర్థికసాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఎరుకల సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికైనా ఇబ్బంది వస్తే ఎమ్మెల్యేగా కాకుండా ఒక సొంత అన్నగా వస్తానని అన్నారు. ఎరుక కుల భవన నిర్మాణంతో పాటు ట్రైనింగ్ సెంటర్, అలాగే, మహిళలకు కుట్టు మిషన్ సెంటర్, టెక్స్‌టైల్ పార్కు, దవాఖానల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేసీఆర్ భరోసాను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న పథకాలను వివరించి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసేలా చేయాలని కోరారు. ప్రజలకు కష్టం, ఆపద వచ్చినప్పుడు రానటువంటివారు ఇప్పుడు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తున్నారని అన్నారు. ఏ పార్టీ అయినా ఎరుకల కులం గురించి ఆలోచించిందా? అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తుల ఆర్థికాభివృద్ధికి ఇంతకుముందు రూ.60 కోట్లు ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో రూ.100 కోట్లు ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్కో స్కీంకు రూ.30 లక్షల సబ్సిడీ ఇస్తున్నారన్నారు. ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉండే వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, కేతిరి రాజశేఖర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కూతాడి శ్రీనివాస్, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లకొండ ప్రభాకర్, నాయకులు రమేశ్, రంజిత్, సరోజన, రాజమణి, సమ్మక్క పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్, మల్లేశం

## దాస్యం వినయ్‌భాస్కర్‌కు తెలంగాణ గుడిసె వాసుల సంఘం మద్దతు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 19 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు తెలంగాణ గుడిసె వాసుల సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని ఆ సంఘం అధ్యక్షుడు కారు ఉపేందర్, ఉపాధ్యక్షుడు మంద మల్లేశం తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ గుడిసెవాసుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994లోనే దాస్యం ప్రణయ్ భాస్కర్ గుడిసెవాసుల కోసం పోరాటం చేశారన్నారు. అలాగే, ప్రస్తుత చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కూడా 30 ఏళ్లుగా నియోజకవర్గంలోని గుడిసె వాసులకు అండగా నిలిచారన్నారు. సుమారు 15 వేల గుడిసెవాసుల కుటుంబాలు ఉన్నాయని, అన్ని ప్రాంతాల్లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి, వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. 58 జీవో గురించి అసెంబ్లీలో ప్రస్తావించి, గుడిసెవాసులకు పట్టాలు ఇప్పించిన వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సాయి నగర్, జితేందర్ కాలనీ, సుర్జిత్ నగర్, వెంకట్రామ నగర్, జంగా భద్రయ్య కాలనీ, అంబేద్కర్ నగర్, సమ్మయ్య నగర్‌లోని గుడిసెవాసులకు కరోనా కష్టకాలంలో, వరదల సమయంలో దాస్యం వినయ్ భాస్కర్ అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో నాయకులు ములుగు ప్రశాంత్, మేడ మల్లిక, రవితేజ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశం

## బీఆర్ఎస్‌కు భవన నిర్మాణ కార్మిక సంఘం మద్దతు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 19 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు భవన నిర్మాణ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతోందని, ఈ మేరకు సోమవారం కార్మికులు పనులు బంద్ చేసి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసే ఆత్మీయ సమావేశంలో పాల్గొని, విజయవంతం చేయాలని సంఘం బాధ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ సాదిక్, హనుమకొండ పట్టణ అధ్యక్షుడు సిరికొండ భిక్షపతి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, ఎలక్ట్రీషియన్ కార్మికుల సంఘం అధ్యక్షుడు జాక్సన్ మాట్లాడుతూ 18వేల మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు దాస్యం వినయ్‌భాస్కర్ ఇప్పించారన్నారు. అలాగే, మృతి చెందిన వందల మంది కార్మికులకు ఆర్థిక సాయం చేశారన్నారు. 14 రంగాల కార్మికులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం నగరంలో భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల శివకుమార్, టౌన్ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు, విశ్వబ్రాహ్మణ సంఘం యూత్ అధ్యక్షుడు నారాయణగిరి రాజు, సెంట్రింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు కల్వచర్ల రమేశ్, ప్లంబింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు కొప్పుల కృష్ణయ్య, పాల్ సీలింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు రాజు ప్రసాద్, వడ్డెర మట్టి కార్మికుల సంఘం అధ్యక్షుడు కుంచం వెంకటేశ్వర్లు, స్లాబ్ లిఫ్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు కందుకూరి రాజయ్య, మార్బుల్ సంఘం అధ్యక్షుడు రఫీ, పెయింటింగ్స్ కార్మికుల సంఘం అధ్యక్షుడు సతీశ్ పాల్గొన్నారు.

## 'రామప్ప'లో సండే సందడి

వెంకటాపూర్, నవంబర్ 19 : మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. రొమేనియా దేశస్తుడు విక్టర్ ఆదివారం తన స్నేహితులతో కలిసి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు. కాగా, ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా రామప్ప దేవాలయంలో కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ రోహిణి పాండే ప్రారంభించారు. దేశంలోని 42 ప్రపంచ వారసత్వ ప్రదేశాల ఫొటోలతో పాటు, వాటి ప్రాముఖ్యత వాటిలో వివరించారు. కార్యక్రమంలో గార్డెన్ ఫోర్‌మెన్ ప్రదీప్‌బాబు, కోఆర్డినేటర్ కుమారస్వామి పాల్గొన్నారు.

## వేయిస్తంభాల గుడిలో కార్తీక వనభోజనాలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 19 : చారిత్రక వేయిస్తంభాల గుడిలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచికట్ల గోపీనాథ్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు ఆలయ ప్రాంగణంలో కార్తీక వనభోజనాలు కార్తీక సమారాధన ఉసిరిక పూజ నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సాయంకాలం పుట్టమట్టితో, ఆవుపాలతో నవరసాలతో సహస్త్ర లింగార్చన నిర్వహించినట్లు పేర్కొనానరు. సెలవురోజు కావడంతో భక్తులు రుద్రేశ్వరస్వామిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. సోమశేఖర శర్మతో సాయంత్రం కార్తీక పురాణంలోని కార్తీకమహత్యాన్ని వివరించారు. తెలంగాణ జైళ్ల శాఖ ఐజీ రాజేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు ప్రథమ సోమవారం సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించనున్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

# వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి
- జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



నయింనగర్ : 52వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మర్రి యాదవరెడ్డి

నయింనగర్, నవంబర్19 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. గ్రేటర్ 52వ డివిజన్‌లో ఆదివారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందజేసిందని గుర్తు చేశారు. డివిజన్ ఇన్‌చార్జి వీరేందర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే దాస్యం వినయ్ భాస్కర్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుగుణాకర్, అశోక్, ఉమా, సరస్వతి పాల్గొన్నారు.

**62వ డివిజన్‌లో..**

కాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాజీపేట 62వ డివిజన్ కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్ పాల్గొని కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టో, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో కాటాపురం రాజు, బస్వ యాదగిరి, సుంచు రఘురాం, కుమ్మరి రాజ్‌కుమార్, పెద్దికాస్ నాగరాజు, రాజేందర్, క్రిస్టోఫర్, ఫర్హాన్, శ్రీనివాస్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

**కాకతీయ కాలనీలో..**

హనుమకొండ సిటీ : బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను దీవించి అధిక మెజార్టీ ఇవ్వాలని కోరుతూ 9వ డివిజన్‌లోని కాకతీయ కాలనీలో బూత్ కన్వీనర్ జానీ ఆజాద్ సింగ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి చూసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలు దీప్‌సింగ్, తరుసింగ్, గురుముఖ్‌సింగ్, గుల్దీప్‌సింగ్, పూజారిసింగ్ పాల్గొన్నారు.

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను మరోసారి ఆశీర్వదించి అభివృద్ధికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ కోరారు. డివిజన్‌లో సీనియర్ నాయకులు రాచర్ల రాము, గట్టు చందు, కొప్పుల సతీశ్, వాడికల నాగరాజు, తాళ్లపల్లి రమేశ్‌గౌడ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నక్క జ్యోతి, ఎండీ తహసీనా, గుడిబోయిన శ్రీనివాస్, అలవాల జైరాజ్, వంగూరి వేంకటేశ్వర్లు, మహ్మద్ జలీల్‌పాషా, గౌస్‌పాషా, ఫర్దీన్, సింగాపురం వంశీ, రాచర్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.



కాజీపేట : సోమిడిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



హనుమకొండ సిటీ : కాకతీయకాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



గిర్మాజీపేట : ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు